# వికాస దశలు..ఎదుగుదల మార్గంలో మైలురాళ్లు

**(జూన్ 19 తరువాయి)**

**యవ్వనారంభ దశ లక్షణాలు**
- ఉత్తర బాల్యదశలోని చివరి సంవత్సరాలు, కౌమార దశలో ప్రారంభ సంవత్సరాలను కలుపుకోవడం వల్ల ఈ దశను అతివ్యాప్త దశ అంటారు
- ఈ దశ కాలం చిన్నదైనా తక్కువ సమయంలో ఎక్కువ మార్పులు జరుగుతాయి

**ఎ) పూర్వ యవ్వనారంభ దశ**
- గౌణ లైంగిక లక్షణాలు కనిపించడం ప్రారంభమవుతుంది
- పునరుత్పాదక వ్యవస్థ పూర్తిగా పరిపక్వత చెందదు

**బి) యవ్వనారంభ దశ**
- లైంగిక పరిపక్వత వల్ల ఆడపిల్లల్లో రుతుస్రావం, మగపిల్లల్లో రాత్రివేళల్లో వీర్యస్కలనం ప్రారంభమవుతాయి
- గౌణ లైంగిక లక్షణాలు ఇంకా అభివృద్ధి చెందే దశలోనే ఉంటాయి

**సి) ఉత్తర యవ్వనారంభ దశ**
- లైంగిక భాగాలు పరిపక్వత చెంది, గౌణ లైంగిక లక్షణాలు బాగా అభివృద్ధి చెంది పనిచేయడం ప్రారంభిస్తాయి
- ఇది బాల్య దశను కౌమారదశతో కలిపే దశ
- వ్యక్తి జీవితంలో అతివేగవంతమైన పెరుగుదల, శిశువు జనన పూర్వదశలో, యవ్వనారంభ దశలో జరుగుతుంది
- ఈ దశ అందరిలో ఒకే వయస్సులో ప్రారంభం కాదు. దీనిలో వైయక్తిక భేదాలుంటాయి
- లైంగిక పరిపక్వత పూర్తికాగానే ఈ దశ అంతమవుతుంది
- పిల్లల పెరుగుదలలో భాగంగా అన్ని దశల్లో కంటే ఎక్కువ దుఃఖాన్ని అనుభవించే దశ
- ఈ దశలో నడక తీరు మారి సిగ్గు, బిడియం వస్తుంది. ఈ దశలో తీవ్రమైన మానసిక ఒత్తిడి ఉంటుంది
- ఈ దశలో నిద్రలేమి, రక్తహీనత మొదలైన లక్షణాలు కనిపిస్తాయి

**6. కౌమారదశ**
- ఈ దశ కాలం 13/14 నుంచి 18 సంవత్సరాలు
- కౌమారదశను ఆంగ్లంలో అడోలెసెన్స్ అని అంటారు
- ఇది Adolescere అనే లాటిన్ పదం నుంచి ఉద్భవించింది
- లాటిన్ భాషలో దీని అర్థం టు గ్రో ఇన్ టూ మెచ్యూరిటీ (పరిపక్వత చెందడం)
- ఈ దశలోని వారినే అడాలెసెంట్ అంటారు
- ఈ దశని టీనేజ్ దశ, సందిగ్ధ దశ, ఒత్తిడి దశ, ఒడిదుడుకుల దశ, పునరుత్పత్తి దశ, యవ్వనారంభ దశ, సమస్యలతో కూడిన దశ, కిశోర ప్రాయ దశ, ఆత్మహత్యలు చేసుకునే దశ, జీవితంలో అత్యంత కీలకమైన దశ, గుర్తింపు కోరుకునే దశ, పగటి కలలు కనే దశ, భిన్న లింగవర్గీయుల పట్ల ఆకర్షణ దశ అని అంటారు

**నిర్వచనాలు**
- కౌమారదశ 'ఒత్తిడి, ప్రయాస, కలత, జగడాలతో కూడుకున్న దశ' – స్టాన్లీ హాల్
- వ్యక్తిలో శారీరక, మానసిక, లైంగిక, సాంఘిక, ఉద్వేగాత్మక సమస్యలను ఎదుర్కొంటూ అధిగమిస్తూ సర్దుబాటు పొందే దశ – కోహ్లెన్
- యవ్వనం సంకుచిత భావన, కౌమారం సమగ్రమైన భావన

**ఎ. శారీరక వికాసం**
- 15 సంవత్సరాల వయసులో వయోజన దశలోని ఎత్తులో 90 శాతం కలిగి ఉంటారు
- బాలికల్లో రుతుస్రావం, అండోత్పత్తి, బాలురలో ఇంద్రియ స్కలనం, శుక్రకణోత్పత్తి ప్రారంభమవుతుంది
- బాలికల్లో గొంతు, తియ్యగా, కీచుగా ఉంటుంది
- బాలురలో గొంతు బొంగురుగా, దృఢంగా ఉంటుంది
- గౌణ లైంగిక లక్షణాలు (ఛాతీమీద, చంకల కింద, జననేంద్రియాల వద్ద వెంట్రుకలు, మీసాలు, గడ్డం రావడం) అభివృద్ధి చెందడం

**సమస్యలు**
- తమ శరీరంలో వచ్చే మార్పులను ఇతరులతో పోల్చుకొని వాటిలో హెచ్చుతగ్గులను చూసి ఆత్మన్యూనతకు లోనవుతారు
- బాలికల్లో రుతుస్రావం, బాలురలో వీర్యస్కలనం జరగటం వల్ల ఆందోళన చెందుతారు
- ముఖంపైన మొటిమలు, మచ్చలు వంటివి రావడం వల్ల ఆందోళన చెందుతారు

**బి) మానసిక వికాసం**
- మానసిక వికాసం, పతాకస్థాయికి చేరుకుంటుంది
- విరోధ స్వభావాన్ని కలిగి ఉంటారు
- విశ్రాంత సమయాన్ని ఒంటరిగా గడుపుతారు
- పగటి కలలు కంటూ, ఏదో విషయం గురించి ఆలోచిస్తూ ఉంటారు
- లైంగిక విషయాల మీద కుతూహలం చూపుతారు
- భిన్న లింగ వ్యక్తులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తారు
- మానసిక వికాసం 18 సంవత్సరాల వరకు జరిగి ఆ తర్వాత ఆగిపోతుందని మనోవిజ్ఞాన శాస్త్రవేత్తల అభిప్రాయం
- వయసు పెరుగుతూ ఉంటే మానసిక వికాసం వేగం తగ్గుతూ వస్తుంది
- సమైక్య ఆలోచన, విభిన్న ఆలోచన, అమూర్త వివేచనం, ఏకాగ్రత, గ్రహింపు వంటి మానసిక ప్రక్రియలు బాగా పెంపొందుతాయి

**సమస్యలు**
- వాస్తవాలను విస్మరించి పగటి కలలు కంటూ ఊహాలోకంలో విహరిస్తారు
- విద్యావ్యవస్థలో పోటీతత్వం వల్ల ఒత్తిడికి లోనవుతారు
- కో–ఎడ్యుకేషన్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సంకుచిత ధోరణుల వల్ల విద్యార్థులు ఆందోళన చెందుతారు



**సి) ఉద్వేగ వికాసం**
- ఈ దశలో ఉద్వేగాలు, తీవ్రస్థాయిలో ఉంటాయి. అస్థిరతతో ఉంటారు
- ప్రేమ, కోపం, త్యాగం అనేవి విపరీతంగా ప్రదర్శిస్తారు నాయక, నాయకి ఆరాధన భావన/వ్యక్తి పూజ హీరోవర్షిప్ కలిగి ఉంటారు
- వీరిలో చిత్తం ఎక్కువగా మారిపోతూ ఉంటుంది
- అభిమాన తారలను, క్రీడాకారులను ఆరాధించి, అనుకరిస్తారు
- జీవితం పట్ల భయాన్ని కలిగి ఉంటారు
- ఈ దశలో వారు అటు చిన్న పిల్లలుగా, ఇటు వయోజనులుగా ఉండటం వల్ల ఒత్తిడికి గురవుతారు. కాబట్టి ఇది సందిగ్ధ కాల దశ
- ఈ దశ చివరికి ఉద్వేగ పరిపక్వతను పొందుతారు

**సమస్యలు**
- ఈ దశలో ఉద్వేగాలు ఒకే రీతిలో ఉండక, తరచూ పెరుగుతూ, తగ్గుతూ ఉంటాయి

**డి. సాంఘిక వికాసం**
- సాంఘిక వికాసం అత్యున్నత స్థాయికి చేరుకుంటుంది
- సమాజంలో ఎక్కువ గుర్తింపును కోరుకుంటారు
- స్నేహబంధాన్ని విమర్శించే తల్లిదండ్రులను ఎదిరిస్తారు
- ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వంటి సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు
- తమను తాము తాదాత్మీకరణం చేసుకుంటారు
- జీవిత విధానం ఏర్పడే దశ

**సమస్యలు**
- సమాజంలోని సంప్రదాయాలను, కట్టుబాట్లను, ఆచారాలను, సాంఘిక నియమాలను విమర్శిస్తూ హద్దుమీరుతారు

**ఇ. నైతిక వికాసం**
- నైతిక వికాసం అత్యున్నత స్థాయికి చేరుకుంటుంది
- తమ ప్రవర్తన వారికి వారే నియంత్రించుకుంటారు
- తమ సొంత అంతరాత్మను ఏర్పరచుకుంటారు

**సమస్యలు**
- 5 ఏళ్లలోపు పిల్లలు అబద్ధాలు ఆడటం తప్పు అని భావిస్తే, కౌమార దశలోని పిల్లలు కొన్ని సందర్భాల్లో అబద్ధం అవసరం అనుకుంటారు
- పెద్దలు బోధించిన నీతి నియమాలను అతిక్రమిస్తారు.

**టెట్ ప్రత్యేకం**
**సైకాలజీ**

**ఎఫ్) భాషా వికాసం**
- భాషా నైపుణ్యాలు బాగా అభివృద్ధి చెందుతాయి
- ఈ దశ పూర్తయ్యేసరికి 40 వేలకు పైన పదాలను తెలుసుకుంటారు
- ఎదుటివారి మాటల్లో, నిందాస్తుతుల్లో వ్యంగ్యాన్ని అర్థం చేసుకుంటారు
- కవితలు, వ్యాసాలు, కథలు రాస్తారు

**సమస్యలు**
- వీరు కూడా వ్యంగ్యంగా మాట్లాడుతారు

**7. వయోజన దశ**
- ఈ దశ కాలం 18–40 సం.లు
- పగటి కలలు మాని వాస్తవికతకు ప్రాధాన్యం ఇచ్చే దశ
- ఆరోగ్య విషయమై వ్యాకులత చెందే దశ
- స్మృతి సామర్థ్యం తగ్గే దశ
- పరిపూర్ణ, పరిపక్వ దశ
- శారీరక, మానసిక పెరుగుదల నిలిచిపోయే దశ
- అనుభవాలు, విస్తృతపరచుకొనే దశ
- సామర్థ్యాలన్నింటిలో పరిపూర్ణత ఏర్పడే దశ
- జీవితంలో స్థిరపడే దశ
- ఉద్యోగపరంగా, జీవనపరంగా, మధ్య వయస్సులో అసంతృప్తికి, ఒత్తిడికి గురవుతారు. దీన్నే ఎరిక్, క్లింగర్, వాయిడ్ అన్నారు
- మధ్య వయసులో వారు, జీవిత చరమాంకం అయిన వృద్ధాప్యంలోని వారు, ఏకాంతాన్ని అభిలషిస్తారు – నార్మన్ విన్సంట్ పీల్

**శివపల్లి**
**సైకాలజీ ఫ్యాకల్టీ**
**టీఎస్, ఏపీ**
**ఏకేఆర్ స్టడీ సర్కిల్**



## కీ పాయింట్స్

**ఉద్వేగ వికాసం**
- ఉద్వేగాన్ని ఆంగ్లంలో ఎమోషన్ అంటారు
- ఎమోషన్ అనే ఆంగ్లపదం Emovere అనే లాటిన్ పదం నుంచి పుట్టింది
- లాటిన్ భాషలో దీని అర్థం 'శరీరం, మనస్సు కలియబెట్టిన స్థితి'
- ఉద్వేగాలకు మూలం సహజాతాలు అని చెప్పింది – **మెక్ డోగల్**
- ప్రతీ వ్యక్తిలో పుట్టుకతో వచ్చిన సహజ ప్రతిస్పందనలే సహజాతాలు
- సహజాతాలకు ఉదాహరణలు – ఆకలి, దప్పిక, నిద్ర, లైంగిక ఇచ్ఛ మొదలైనవి
- ఒక వ్యక్తి సంతృప్తి చెందడం/ సంతృప్తి చెందక పోవడం అనే అంశాల ఆధారంగా ఉద్వేగాలు ఏర్పడతాయి
- ప్రేమ అనేది సంతోషం, అంగీకారం అనే ఉద్వేగాలతో కూడిన ద్వితీయ ఉపగమం
- శారీరక ప్రేరేపణ, బహిరంగ ప్రవర్తన ప్రేరేపించే క్లిష్టమైన మానసిక స్థితినే ఉద్వేగం అంటారు
- ఉద్వేగాలను అనుకూల ఉద్వేగాలుగా, ప్రతికూల ఉద్వేగాలుగా విభజించింది – **బింగ్‌హాం**
- ఉద్వేగ వికాసం మీద పరిశోధనలు చేసింది – **బ్రిడ్జెస్**
- బ్రిడ్జెస్ ప్రకారం శిశువులో మొదటిసారి కనిపించే ఉద్వేగం – **ఉత్తేజం**
- అభ్యసనం, పరిపక్వతలపై ఉద్వేగ వికాసం ఏర్పడుతుంది
- ఉద్వేగ వికాసం మీద ప్రభావం చూపే హార్మోన్ – **ఎడ్రినలిన్**
- ఉద్వేగాల తీవ్రత ఎక్కువగా ఉండే దశ – **శైశవ దశ**
- ఉద్వేగాలు అస్థిరంగా ఉండే దశ – **కౌమార దశ**
- ఉద్వేగాలు స్థిరంగా ఉండే దశ – **వయోజన దశ**
- ఉద్వేగాల ప్రతిస్పందనలో భిన్నత్వం ప్రారంభమయ్యే దశ – **శైశవ దశ**
- తులనాత్మకంగా ఉద్వేగాలు మార్పు చెందే దశ – **శైశవ దశ**
- తీవ్రమైన ఉద్వేగ తన్యతతో కూడుకున్న దశ – **కౌమార దశ**
- వయసు పెరిగేకొద్దీ పిల్లల్లో పదజాలం పెరుగుతుంది. పదేళ్ల నాటికి 34,300 పదాలు ఏర్పడతాయి
- బొమ్మరిల్లు కట్టే దశ – **పూర్వ బాల్యదశ**
- మానసిక చలనాత్మక రంగం ద్వారా ఏర్పడే వికాసంలో శారీరక వికాసం ముడిపడి ఉంటుంది
- తగినంత సామర్థ్యంతో, వేగంతో కాళ్లు, చేతులు ఉపయోగించడాన్ని 'చలనాత్మక వికాసం' సూచిస్తుంది
- జ్ఞానేంద్రియాల సహాయంతో ప్రతి వ్యక్తి పరిసరాల్లోని ఉద్దీపనలకు అనుగుణంగా ప్రతిస్పందనలను ఏ విధంగా వెలిబుచ్చారో తెలుసుకొని ఆ విధంగా ప్రవర్తించడం – **జ్ఞానేంద్రియ వికాసం**
- మానసిక వికాసం అనేది సమగ్రమైన మనోవిజ్ఞాన శాస్త్రం
- ప్రతి వ్యక్తిలో ఉండే ఆలోచన, వివేచన, ఊహ, స్మృతి, ప్రజ్ఞ, సంజ్ఞానాత్మక, భాష మొదలైనవి మానసిక శక్తులను తెలియజేసే భావనే – **మానసిక వికాసం**
- మానసిక వికాసం అభివృద్ధి చెందడానికి మూలం – **మెదడు**
- మానవశరీరం పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉంటేనే మెదడు బాగా పనిచేస్తుంది
- ప్రతి శిశువులో మొదటిగా వికాసం చెందే జ్ఞానేంద్రియ సామర్థ్యం – **స్పర్శ**
- పుట్టిన శిశువులో అతి తక్కువగా అభివృద్ధి చెందిన జ్ఞానేంద్రియ సామర్థ్యం – **దృష్టి**
- చతురస్రాకారంలో ఉండే మొండెం క్రమంగా దీర్ఘ చతురస్రాకారంలో మారే దశ – **పూర్వ బాల్య దశ**
- ఒక జీవి బాహ్య పరిసరాలతో తీవ్రమైన ఉద్దీపనలకు ప్రతిస్పందన చేసేటప్పుడు ఆంతరంగికంగా శరీరంలో వచ్చే మార్పుల వల్ల ప్రవర్తనలో కనిపించే తీవ్రస్థితిని 'ఉద్వేగం' అంటారు
- ఒక వ్యక్తి సంతృప్తి చెందడం/ సంతృప్తి చెందక పోవడం అనే అంశాల ఆధారంగా ఉద్వేగాలు ఏర్పడతాయి
- ఉద్వేగాలను అనుకూల ఉద్వేగాలుగా, ప్రతికూల ఉద్వేగాలుగా విభజించింది – **బింగ్‌హాం**

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఫ్యాకల్టీ పోస్టులు..

**మీరట్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 42
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: బయోఇన్ఫర్మాటిక్స్, పాథాలజీ, ప్లాంట్ బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, ఫ్రూట్ సైన్స్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూన్ 23
- వెబ్‌సైట్: www.svpuat.edu.in

### నైపర్‌లో...

**మొహాలీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 19
- పోస్టులు: సైంటిఫిక్ కోఆర్డినేటర్, ఎస్‌ఆర్‌ఎఫ్, టెక్నికల్ అసిస్టెంట్, క్లర్క్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 30
- వెబ్‌సైట్: https://www.niper.gov.in

### యంగ్ ప్రొఫెషనల్స్...

**న్యూఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: యంగ్ ప్రొఫెషనల్–1
- విభాగాలు: అడ్మినిస్ట్రేషన్, ఐటీ
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 30
- వెబ్‌సైట్: www.icmr.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్–డి, గ్రూప్స్: జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశంలో ప్రథమ మహిళా రైల్ ఇంజిన్ డ్రైవర్?

**జూన్ 16 తరువాయి**

**టెట్ ప్రత్యేకం**
**సోషల్ స్టడీస్**

**109. కింది వాటిలో సరికాని వాక్యం?**
ఎ. ప్రజలు మాట్లాడేది భాష
బి. ప్రజలు రాసేది లిపి
సి. ఒక భాషా పదాలు ఏ లిపిలోనైనా రాయవచ్చు
డి. ఒక భాషా పదాలు వేరే భాషలోకి చేరవు

**110. తెలుగు, తమిళం, దేవనాగరి వంటి లిపులకు మూలమైన లిపి?**
ఎ. ఖరోష్టిలిపి  బి. బ్రాహ్మీలిపి
సి. అరమాయిక్ లిపి
డి. పర్షియన్ లిపి

**111. ప్రాచీన కాలంలో రాయడానికి ఉపయోగించిన భూర్జ పత్రాల చెట్లు ఎక్కడ పెరిగాయి?**
ఎ. హిమాలయాలు
బి. నీలగిరి పర్వతాలు
సి. ఆరావళి పర్వతాలు
డి. తూర్పు కనుమలు

**112. దక్షిణ భారతదేశంలో ప్రాచీన కాలంలో రాయడానికి ఉపయోగించిన సాధనాలు?**
ఎ. కాగితం, ఘంటం
బి. తాటి ఆకులు, ఘంటం
సి. జంతు చర్మం, ఘంటం
డి. చెక్క, ఘంటం

**113. సంస్కృతంలో ఆది కావ్యం?**
ఎ. మహాభాగవతం  బి. మహాభారతం
సి. రుగ్వేదం  డి. రామాయణం

**114. జాతక కథలు ఏ మతానికి చెందినవి?**
ఎ. జైన  బి. బౌద్ధ
సి. హిందూ  డి. శైవ

**115. కింది వాటిలో శస్త్ర చికిత్సల గురించి తెలియజేసే ప్రాచీన గ్రంథం?**
ఎ. చరక సంహిత
బి. శుశ్రుత సంహిత
సి. ఆర్యభట్టీయం  డి. అష్టాధ్యాయ

**116. శూద్రకుడు రాసిన మృచ్ఛకటికం ఎవరి గురించి తెల్పుతుంది?**
ఎ. పట్టణ ప్రజలు
బి. గ్రామీణ ప్రజలు
సి. సైనిక విషయాలు
డి. పరిపాలనా విషయాలు

**117. కింది వాటిలో మొదటి సంస్కృత పద్య కావ్యం?**
ఎ. రామాయణం  బి. బుద్ధచరిత్ర
సి. అష్టాధ్యాయ  డి. అమరకోశం

**118. రాష్ట్రంలో పోలీసు డిపార్టుమెంటు ఎవరి ఆధీనంలో ఉంటుంది?**
ఎ. రక్షణ శాఖ  బి. రెవెన్యూశాఖ
సి. హోంశాఖ  డి. న్యాయశాఖ

**119. సివిల్ (పౌర) నేరాల్లో న్యాయస్థానంలో కేసు నమోదు చేసేవారు?**
ఎ. పోలీసులు
బి. నష్టానికి గురైనవారు
సి. లాభం పొందినవారు
డి. మోసం చేసినవారు

**120. క్రిమినల్ నేరాలను మొదట ఎక్కడ విచారిస్తారు?**
ఎ. పోలీసు స్టేషన్
బి. జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు
సి. హైకోర్టు  డి. సెషన్స్ కోర్టు

**121. తెలంగాణలో వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న గ్రామీణ కుటుంబాలు?**
ఎ. 1/5వ వంతు  బి. 2/5వ వంతు
సి. 3/5వ వంతు  డి. 4/5వ వంతు

**122. రైతులు, కంపెనీల మధ్య అవగాహనతో చేసే వ్యవసాయానికి గల పేరు?**
ఎ. సేంద్రియ వ్యవయాసం
బి. ఒప్పంద వ్యవసాయం
సి. సాంద్ర వ్యవసాయం
డి. విస్తృత వ్యవసాయం

**123. ఒప్పంద వ్యవసాయంలో గల లోపం?**
ఎ. స్థిరమైన ధరలు
బి. పంటల నాణ్యత
సి. అధిక పెట్టుబడులు
డి. పైవి ఏవీకావు

**124. మన దేశంలో గల సంతల సంఖ్య?**
ఎ. 10,000  బి. 15,000
సి. 20,000  డి. 25,000

**125. సంతలు జరిగే రోజులు– ప్రదేశాలకు సంబంధించి తప్పు జతను గుర్తించండి?**
1. ఆత్మకూరు– సోమవారం
2. మునుగోడు– గురువారం
3. కట్టంగూరు– బుధవారం
4. నార్కట్ పల్లి– శుక్రవారం

**126. చౌటుప్పల్ గ్రామంలో సంత జరిగే రోజు?**
ఎ. ఆదివారం  బి. సోమవారం
సి. మంగళవారం  డి. బుధవారం

**127. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తిదారులను నేరుగా వినియోగదారులను కలపడానికి ప్రారంభించింది?**
ఎ. రైతు బంధు  బి. అప్నా బజార్
సి. రైతు బజార్  డి. రైతు మార్కెట్



**128. రైతు బజార్‌లో ధర ఏ విధంగా నిర్ణయిస్తారు?**
ఎ. టోకు వర్తకుని ధరకంటే 10శాతం అధికం, చిల్లర వర్తకుని ధర కంటే 10శాతం తక్కువ
బి. టోకు వర్తకుని ధర కంటే 25 శాతం అధికం, చిల్లర వర్తకుని ధర కంటే 25శాతం తక్కువ
సి. టోకు వర్తకుని ధర కంటే 30శాతం అధికం, చిల్లర వర్తకుని ధర కంటే 30శాతం తక్కువ
డి. టోకు వర్తకుని ధర కంటే 40శాతం అధికం, చిల్లర వర్తకుని ధర కంటే 40శాతం అధికం.

**129. రైతు బజార్‌లో రైతులతో పాటు దుకాణాలు ఎవరికి కేటాయిస్తారు?**
ఎ. మిల్లర్
బి. స్వయం సహాయక సంఘసభ్యులు
సి. కమిషన్ ఏజెంట్లు
1. ఎ, బి, సి  బి. ఎ, బి
సి. బి, సి  డి. సి

**130. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ప్రారంభ కనీస ధర దేనితో ప్రారంభం అవుతుంది?**
ఎ. గిట్టుబాటు ధర
బి. సేకరణ ధర
సి. మద్దతు ధర  డి. జారీ ధర

**131. కనీస మద్దతు ధరలు ప్రకటించంది ?**
ఎ. రైతులు
బి. వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లు
సి. ప్రభుత్వం
డి. కొనుగోలుదారులు

**132. కనీస మద్దతు ధర కంటే ధరలు క్షీణించినప్పుడు పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏ సంస్థ ద్వారా కొనుగోలు చేస్తుంది?**
ఎ. ICAR  బి. FCI
సి. ఇక్రిశాట్
డి. భారత గిడ్డంగి సంస్థ

**133. రాష్ట్ర వ్యవసాయోత్పత్తుల్లో మార్కెట్ యార్డుల్లో అమ్మే పంటల వాటా?**
ఎ. 1/4వ వంతు  బి. 1/2వ వంతు
సి. 3/4వ వంతు  డి. 2/5వ వంతు

**134. వ్యవసాయ మార్కెట్ యార్డులో సరుకు విక్రయించిన రైతులు చెల్లించాల్సిన రుసుం?**
ఎ. నూటికి రూ.1  బి. నూటికి రూ.2
సి. నూటికి రూ.3  డి. నూటికి రూ.4

**135. మొత్తం గ్రామీణ కుటుంబాల్లో వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న కుటుంబాలు?**
ఎ. 1/5వ వంతు  బి. 2/5వ వంతు
సి. 3/4వ వంతు
డి. 4/5వ వంతు

**136. వ్యవసాయ మార్కెట్ యార్డులో సరుకు విక్రయించిన రైతులు చెల్లించాల్సిన చార్జీలు రూ.?**
ఎ. నూటికి రూ. 1.50
బి. నూటికి రూ. 2.50
సి. నూటికి రూ. 3.50
డి. నూటికి రూ. 4.50

**137. కొన్ని కంపెనీలకు ముందుగా అంగీకరించిన ధర మేరకు పంటలను ఉత్పత్తి రైతులు సరఫరా చేసే విధానానికి గల పేరు?**
ఎ. సేంద్రియ  బి. విస్తృత
సి. ఒప్పంద  డి. ఏదీకాదు

**138. రాష్ట్రంలో మొత్తం రైతులతో చిన్న రైతుల వాటా ?**
ఎ. 1/2  బి. 2/5
సి. 3/5  డి. 4/5

**139. కింది వాటిలో ఒప్పంద వ్యవసాయం వల్ల కలిగే దుష్పరిణామం?**
ఎ. అధిక రసాయన ఎరువుల వినియోగం
బి. ఆహార భద్రత క్షీణించడం
సి. భూగర్భజలాల అధిక వినియోగం
డి. పైవన్నీ

**140. 2011లో భారతదేశంలో 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్య?**
ఎ. 945  బి. 943
సి. 940  డి. 931

**141. స్త్రీలకు వారసత్వ ఆస్తిలో పురుషులతో సమానంగా హక్కు కల్పించిన తొలి రాష్ట్రం?**
ఎ. కేరళ  బి. మహారాష్ట్ర
సి. ఆంధ్రప్రదేశ్  డి. పశ్చిమబెంగాల్

**142. భారతదేశంలో ప్రథమ మహిళా రైలింజిన్ డ్రైవర్?**
ఎ. సత్యవతి యాదవ్
బి. సురేఖ యాదవ్
సి. సుజాతా యాదవ్
డి. సుప్రియాంక యాదవ్

**143. అక్షరాస్యత లెక్కించడానికి ఏ వయస్సు లోపు వారిని పరిగణిస్తారు?**
ఎ. 0.5 సంవత్సరాలు
బి. 0.6 సంవత్సరాలు
సి. 0–7 సంవత్సరాలు
డి. 0.8 సంవత్సరాలు

**144. భారతదేశంలో మహిళలు అనేక రంగాల్లో ప్రగతి సాధించడానికి కారణమైన అంశాలు ఏ దశకంలో చోటు చేసుకున్నాయి?**
ఎ. 1950  బి. 1960
సి. 1970  డి. 1980

**145. భారతదేశంలో మొదట జనగణన జరిగిన సంవత్సరం?**
ఎ. 1871  బి. 1872
సి. 1880  డి. 1882

**146. కింది వాటిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న రాష్ట్రం?**
ఎ. కేరళ  బి. మధ్యప్రదేశ్
సి. హర్యానా  డి. తెలంగాణ

**147. పనిచేసే సమూహం వయస్సు జనాభా లెక్కల ప్రకారం?**
ఎ. 14–25 సంవత్సరాలు
బి. 14–45 సంవత్సరాలు
సి. 15–59 సంవత్సరాలు
డి. 14–60 సంవత్సరాలు

**148. జనాభా గణన ప్రకారం అక్షరాస్యతను అంచనా వేయడానికి పరిగణించే వయస్సు?**
ఎ. 5 సంవత్సరాల పైబడి
బి. 7 సంవత్సరాల పైబడి
సి. 9 సంవత్సరాల పైబడి
డి. 10 సంవత్సరాల పైబడి

**149. భారతదేశంలో జనాభా క్షీణించిన సంవత్సరం?**
ఎ. 1911  బి. 1920
సి. 1931  డి. 1941

**150. దేశంలో అత్యధిక, అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రాలు?**
ఎ. పశ్చిమ బెంగాల్, సిక్కిం
బి. గోవా, హిమాచల్ ప్రదేశ్
సి. బీహార్, అరుణాచల్‌ప్రదేశ్
డి. కేరళ, మేఘాలయ

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 109.4 | 110.2 | 111.1 | 112.2 |
| 113.4 | 114.2 | 115.2 | 116.1 |
| 117.2 | 118.3 | 119.2 | 120.1 |
| 121.2 | 122.2 | 123.3 | 124.4 |
| 125.3 | 126.1 | 127.3 | 128.2 |
| 129.2 | 130.3 | 131.3 | 132.2 |
| 133.1 | 134.1 | 135.2 | 136.3 |
| 137.3 | 138.4 | 139.4 | 140.3 |
| 141.3 | 142.2 | 143.3 | 144.4 |
| 145.2 | 146.3 | 147.3 | 148.2 |
| 149.2 | 150.3 | | |

రామాంజనేయులు, ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

## మీకు తెలుసా?



**క్రూయిజ్ క్షిపణులు**
- ఇవి భౌగోళిక లక్ష్యాలపై దాడి చేయడానికి కంప్యూటర్‌తో నిర్ణయించిన మార్గంలో ప్రయోగించే క్షిపణులు. వీటి ప్రయానం సాధారణంగా భూవాతావరణంలోనే దాదాపు స్థిర వేగంతో జరుగుతుంది. బాలిస్టిక్ క్షిపణుల్లాగా భూవాతావరణాన్ని దాటి ప్రయాణించవు.
- లక్ష్యాలవైపునకు, భూమికి దాదాపు సమాంతరంగా ప్రయాణించి లక్ష్యాన్ని చేరే సమయంలో నిలువుగా పైకి లేచి కొంత ఎత్తు తర్వాత భూగురుత్వాకర్షణ ఉపయోగించి లక్ష్యాలపై పడి వాటిని నాశనం చేస్తాయి. ఈ క్షిపణులు సాధారణంగా మార్గనిర్దేశక వ్యవస్థ, పేలోడ్, విమానచోదక వ్యవస్థను కలిగి ఉంటాయి. ఫ్లైట్ కంట్రోల్ కోసం వీటికి ఎయిర్‌క్రాఫ్ట్ లాగా చిన్న చిన్న రెక్కలను అమర్చుతారు. ఫలితంగా ఎగిరే సమయంలో వీటిని నియంత్రించే వీలు కలుగుతుంది.
- పేలోడ్‌గా సంప్రదాయ వార్‌హెడ్‌లనూ (లేదా) అణువార్ హెడ్‌లను అమర్చి ప్రయోగించవచ్చు. క్రూయిజ్ క్షిపణుల్లో చోదక వ్యవస్థల్లో భాగంగా జెట్ ఇంజన్ గానీ, టర్బోఫ్యాన్ ఇంజన్లను అమర్చుతారు. ఫలితంగా తక్కువ ఎత్తుల్లోనూ సబ్‌సోనిక్ వేగంతో, అధిక సామర్థ్యంతో ప్రయాణిస్తాయి.

**ఉదా.** భారత్, రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్న బ్రహ్మోస్–2 సూపర్‌సోనిక్ క్షిపణి